క్లుప్తంగా

విద్యుత్ డీఈఈగా నాగేంద్రప్రసాద్



ఆలూరు రూరల్: ఆలూరు విద్యుత్ ఆపరేషన్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా నాగేంద్రప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు విజిలెన్స్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న ఆయన్ను పదోన్నతిపై ఆలూరు డీఈఈగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

15 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

గోనెగండ్ల: సంక్రాంతి పండుగ సందర్భంగా గోనెగండ్లలో 15వ తేదీ నుంచి రాయలసీమ స్థాయి, ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రామన్, బాషా తెలిపారు. వారు సోమవారం మాట్లాడుతూ.. రాయలసీమ స్థాయి పోటీల విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.8 వేలు, నాల్గవ బహుమతి రూ.5 వేలు. అలాగే గ్రామీణ స్థాయి విజేతలకు వరుసగా రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేలు అందించనున్నట్లు వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు 14వ తేదీ లోపు రాయలసీమ స్థాయి పోటీలకు రూ.500, గ్రామీణ స్థాయి పోటీలకు రూ.350 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని, వివరాలకు 99899 57105, 96403 99563 నంబర్లను సంప్రదించాలన్నారు.

రంగనాథస్వామి హుండీ ఆదాయం రూ.14.9 లక్షలు



హుండీ కానుకల లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని పులికొండ గ్రామంలో కొలువైన రంగనాథ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.14,90,154 వచ్చినట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం తెలిపారు. గతేడాది ఆదాయం రూ.12 లక్షలు కాగా ఈ ఏడాది స్వామి వారి ఆదాయం పెరిగింది. కానుకల లెక్కింపులో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, చైర్మన్ రాఘవేంద్ర, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

20న బండలాగుడు పోటీలు

తుగ్గలి: మునిస్వామి ఉరుసు పురస్కరించుకొని ఈనెల 20న నల్లగుండ్లలో రాష్ట్రస్థాయి ఆరు పళ్ల సైజు ఎద్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు సోమవారం గ్రామస్తులు తెలిపారు. పోటీలలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన ఎద్ల యజమానులకు వరుసగా రూ.40,016, రూ.30,016, రూ.20,016, రూ.10,016, రూ.5,016 అందజేస్తారని వెల్లడించారు. వివరాలకు 8919588469, 91773 68601 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఈ-క్రాప్ 95 శాతం పూర్తి

ఆలూరు రూరల్: హాలహర్వి మండలంలో ఈ ఏడాది రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి ఈ క్రాప్ నమోదు 95 శాతం పూర్తి చేసినట్లు ఏఓ శివశంకర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఈ ఏడాది ఇప్పటి వరకు 15 ఆర్బీకేల పరిధిలో 4,756 ఎకరాల్లో రైతులు పంట సాగు చేశారన్నారు. 243 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేస్తున్నారని చెప్పారు. వచ్చే ఫిబ్రవరి నెల 20వ తేదీలోగా వరి పంటకు ఈ-క్రాప్ పూర్తి చేయిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 28న ఆర్బీకేల్లో జాబితాను ప్రదర్శిస్తామన్నారు.

శ్మశాన వాటిక కు స్థలం విరాళం

చిప్పగిరి: మండలంలోని నేమకల్లు గ్రామానికి శ్మశాన వాటిక కోసం 2.50 ఎకరాల భూమిని చిప్పగిరి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గుమ్మనూరు నారాయణ విరాళంగా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ నేమకల్లు గ్రామానికి శ్మశాన వాటికకు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు మంత్రి గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్లారన్నారు. మంత్రి సహకారంతో శ్మశాన వాటికకు భూమిని విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. సోమవారం ఆ భూమిని పరిశీలించి ముళ్లకంపలు తొలగించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీధర్, రాజన్న, రంగస్వామి, హేమంత్, నారి, చంద్రయ్య, సిద్దు తదితరులు ఉన్నారు.

షేక్ ఫాతిమాకు ఘన నివాళి

ఎమ్మిగనూరుటౌన్: దేశంలో మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా అందరికీ ఆదర్శనీయమని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నరాజు పేర్కొన్నారు. ఫాతిమా జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం పట్టణంలోని ఉర్దూ హైస్కూల్ ఆవరణలోని ఆమె విగ్రహానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫాతిమా జీవిత చరిత్రను 8వ తరగతి పాఠ్యాంశంలో చేర్చడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎస్టీయూ నాయకులు బసవరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ భవనంలో సోమవారం భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బందెనవాజ్, సర్పంచ్ హైమవతి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కరుణాకర్ తదితరులు ఫాతిమా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జగనన్న పాలనలో పేదలకు అందలం

- ఆలూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



ఆలూరులో లబ్ధిదారుడికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు: వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల కష్టాలను గుర్తించి శాశ్వతంగా పరిష్కరించడంతో వారు సుఖసంతోషాలతో ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఆలూరు 3వ సచివాలయం పరిధిలో సోమవారం మండల కన్వీనర్ వీరేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక రంగాల్లో అట్టడుగున ఉన్న వారికి అండగా నిలిచి సంక్షేమ పథకాలను మంజూరు చేయడం ద్వారా వారి ఆర్థిక పరిపుష్టిని పెంచడం జరిగిందన్నారు. పలు కాలనీలలో దాదాపు రూ.12 కోట్లతో అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ స్వామి, శ్రీనివాసులు, జెడ్పీటీసీ ఏరూరు శేఖర్, ఎంపీపీ శ్రీరాములు, మండల కో-ఆప్షన్ మెంబర్ బాషా, ఈరమ్మ, బోయ ఎల్లమ్మ, జీరా నాగమ్మ, మోతి ఎల్లమ్మ, వైస్ ఎంపీపీ నాగవేణి, హనుమయ్య, గోవిందు, శ్రీధర్, ఈరన్న, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం



మద్దికెరలో వృద్ధురాలికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

మద్దికెర: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమ ప్రాధాన్యతనిస్తున్నారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పష్టం చేశారు. ఆదివారం మద్దికెర ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి మూడున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని నవరత్నాలు అమలు చేసి అవినీతికి తావు లేకుండా అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షలు కేటాయించినందని వివరించారు. ఇచ్చిన మాట మేరకు దఫాలుగా పింఛన్ మొత్తాన్ని రూ.2,750కు పెంచారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పరితపించే సీఎం జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ దేవిరెడ్డి మురళీధర్ రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప, సర్పంచులు బండారు సుహాసిని, మల్లికార్జున, మండల ఉపాధ్యక్షుడు మహేష్‌రెడ్డి, ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, గద్దల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మిగనూరుటౌన్: క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆటగాళ్ల నైపుణ్యం పెరుగుతుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, బీఆర్ బసిరెడ్డి పేర్కొన్నారు. శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆర్గనైజర్లు మున్సిపల్ వైస్‌చైర్మన్ నజీర్‌అహమ్మద్, విశ్వనాథ్ రమేష్ నిర్వహణలో జరుగుతున్న వైఎస్సార్ అంతర్రాష్ట్ర కబడ్డీ, వాలీబాల్ పోటీలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, పట్టణ, రూరల్ సీఐలు మధుసుదన్‌రావు, మంజునాథ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. క్రీడాకారులు స్నేహభావంతో ఆడాలని గెలుపోటములు సమానంగా తీసుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నేడు కుంభోత్సవం

హొళగుంద: కోగిలతోటలో వెలసిన మారెమ్మ దేవికి మంగళవారం మేటి కుంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ యాట గురుపాదమ్మ, ఎంపీటీసీ రాజేశ్వరి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, ఇతర ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

నవరత్నాలతో పేదల ఇళ్లలో వెలుగులు

- పింఛను సొమ్ము పెంపుతో అవ్వాతాతలకు ఆర్థిక భరోసా
- నందవరంలో నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి



లబ్ధిదారులకు నూతన పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి

నందవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో పేదల ఇళ్లలో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే చెన్నకేశరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గ్రామ సచివాలయం -1 ఆవరణలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లంచాలకు తావులేకుండా అర్హతే ప్రమాణికంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. నందవరం మండలంలో 7,271 పింఛన్లు ఉన్నాయని, కొత్తగా 239 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులకు లంచం ఇస్తేనే పింఛన్ మంజూరయ్యేదన్నారు. ప్రస్తుతం సచివాలయం, వలంటీర్ వ్యవస్థతో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛనతో పాటు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందుతున్నాయని వివరించారు.

తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలి

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, అందుకు తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సూచించారు. ఆయన మట్లాడుతూ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సంపాదిస్తే పేదల జీవన ప్రామాణాలు మెరుగుపడతాయన్నారు. పేదల విద్య కోసం సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శివారెడ్డిగౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, పేట శ్రీనివాసరెడ్డి, విరుపాక్షిరెడ్డి, నిఖిల్ చక్రవర్తి, తోట సావిత్రి, ఎంపీడీఓ కృష్ణమూర్తి, తహసీల్దార్ నిత్యానందరాజు, ఎస్ఐ మహేష్‌కుమార్, ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ ఇరిగేషన్‌తో అధిక ప్రయోజనం



రామళ్లకోటలో డ్రిప్ పరికరాల వినియోగాన్ని పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ స్టేట్ పీఓ హరినాథరెడ్డి

వెల్దుర్తి: డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం)తో రైతులకు నీటి ఆదాతో పాటు అధిక మేలు జరుగుతుందని ఏపీఎంఐపీ (డ్రిప్ ఇరిగేషన్) స్టేట్ పీఓ హరినాథ్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం నంద్యాల, కర్నూలు జిల్లాల్లో రైతులకు సబ్సిడీపై అందించిన పరికరాలు, డ్రిప్ విధానంలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఓర్వకల్లు మండలం కాలువ గ్రామ రైతు వెంకటేశ్వర్లు మూడెకరాలలో సాగు చేసిన అరటి పంట, వెల్దుర్తి మండలం రామళ్లకోటలో రైతు బాలు ఎకరా పొలంలో సాగు చేసిన కరివేపాకు పంట, కృష్ణగిరి మండలం తొగర్చేడు రైతు వెంకటేశ్వరరెడ్డి ఐదెకరాలలో సాగు చేసిన మామిడి మొక్కలను పరిశీలించారు. రామళ్లకోట రైతు బాలు ఎకరా పొలంలో రూ.45 వేల డ్రిప్ పరికరాలు 10 శాతం ధరకు పొంది (90 శాతం సబ్సిడీ) ఒక ఇంచు నీటితో కరివేపాకు సాగుచేసి అధిక లాభాలు అర్జించినట్లు తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. పీఓ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయవచ్చని, మొక్కలకు అందించాల్సిన ఎరువులు, మందులు పక్కాగా అవసరమైన వరకు అందించవచ్చని తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని వివరించారు. ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పిస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎంఐపీ జిల్లా పీడీ ఉమామహేశ్వరమ్మ, ఏపీడీ రాజాకృష్ణారెడ్డి, కర్నూలు సెక్టార్ హార్టికల్చర్ ఆఫీసర్ విజయలక్ష్మి, రైతులు ఉన్నారు.

ఫల్కందొడ్డి వృషభాల జయకేతనం



వృషభాల యజమాని ఖాజాహుసేన్‌కు బహుమతి ప్రదానం చేస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మిగనూరు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం న్యూ క్యాటగిరీ వృషభాల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. పోటీల్లో కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా ఫల్కందొడ్డి వృషభాలు గెలుపొందగా యజమాని ఖాజాహుసేన్‌కు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు. రెండో స్థానం గోనెగండ్ల మండలం చిన్ననెలటూరు వృషభాల యజమాని గాజుల కుమారస్వామికి రూ.40 వేలు, మూడో స్థానం ఓర్వకల్లుకు చెందిన వృషభాల యజమాని మంగలి నడిపి వెంకటేశ్వర్లుకు రూ.30 వేలు, నాల్గవ స్థానం తాడిపత్రి తాలుకా గన్నెవారి పల్లె వృషభాల యజమాని రమేష్‌బాబు యాదవ్‌కు రూ.20 వేలు, ఐదో స్థానం నంద్యాల జిల్లా భీమవరం వృషభాల యజమాని జీకె రెడ్డికి రూ.10 వేల నగదు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు బీఆర్ బసిరెడ్డి, సోగనూరు భీమిరెడ్డి, కుమారస్వామి, వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, పోటీల వ్యాఖ్యాతలు రామానాయుడు, కలాం తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు భోజన సౌకర్యం

పత్తికొండటౌన్: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సోమవారం స్కానింగ్ పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన గర్భిణులు, వారి సహాయకులకు పోచిమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. వైద్యాధికారులు సుజాత, వెంకటేశ్వర్లు, సేవాదళ్ అధ్యక్షుడు పి.మురళీధర్ రెడ్డి, కుమార్తె భార్గవి పాల్గొని భోజనం వడ్డించారు. స్కానింగ్, వైద్య పరీక్షల కోసం పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాలనుంచి దాదాపు వంద మంది గర్భిణులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. వారికి ఆస్పత్రి ఆవరణంలో భోజన సౌకర్యం కల్పించారు. అంతకుముందు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తయి నాలుగేళ్లు అయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ఆలూరు: స్థానిక హత్తిబెళగల్ రోడ్డు సమీపంలోని ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల విద్యార్థినుల కు సోమవారం హెచ్ఎం జమ్మన్న సమక్షంలో రెన్యూ పవర్ కంపెనీ ప్రతినిధులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిని హెచ్ఎం జమ్మన్న, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసులు, ఉదయ్ ఉన్నారు.

ఆలూరు రూరల్: స్థానిక భవిత కేంద్రంలో రెన్యూ పవర్ ప్రైవేటు కంపెనీ ప్రతినిధులు 20 మంది దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వారికి భవిత కేంద్రం ఉపాధ్యాయులు రామదాసు, అరుణ జ్యోతి, ఫిజియోథెరపిస్ట్ సోమశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

గోనెగండ్ల: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన గాజులదిన్నె ప్రాజెక్ట్ స్టేజీ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ వాహన దారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం శ్రేయస్కరం

తుగ్గలి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం చేయించుకోవడం తల్లీబిడ్డకు శ్రేయస్కరమని వైద్యాధికారిణి హరిత అన్నారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పగిడిరాయి పీహెచ్‌సీలో 46 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తారన్నారు. రక్తహీనత లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్ బండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్లను సద్వినియోగం చేసుకోండి

ఆలూరు రూరల్: విద్యార్థులు సీజనల్ హాస్టళ్లను సద్వినియోగం చేసుకోవాలని హాలహర్వి ఎంఈఓ ఈరన్న సూచించారు. ఆయన సోమవారం నిట్రవట్టి, బిలేహాల్ గ్రామాల్లో సీజనల్ హాస్టళ్లను ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు మరో ప్రాంతానికి వలస వెళితే చిన్నారులు చదువు నుంచి దూరం కాకుండా ప్రభుత్వం సీజనల్ హాస్టళ్లను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ హాస్టళ్ల ద్వారా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

నందవరం: మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో వైకేపీ ఏపీఎం చిన్న వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్‌ను ఎంఈఓ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ హాస్టళ్లలో వలస వెళ్లిన వారి పిల్లలు, బడికి దూరంగా ఉన్న చిన్నారులు, మధ్యలో మానేసిన వారికి ప్రవేశం కల్పిస్తామన్నారు.

నేడు మరకట్టులో జీజీఎంపీ

ఆలూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం మరకట్టు గ్రామంలో ఉంటుందని ఎంపీడీఓ అల్లబకాష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీరేష్ తెలిపారు. కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం హాజరు కానున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

వెల్దుర్తి: పట్టణానికి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్ సింగ్ సోమవారం తన జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయానికి సాహిత్య, ఆధ్యాత్మిక పుస్తకాలను విరాళంగా అందించారు. గ్రంథాలయాధికారిణి కవితాబాయ్ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. పాఠకులు గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం



అపస్మారక స్థితిలో శేకన్న

హొళగుంద: మండల కేంద్రానికి చెందిన శేకన్న (25) సోమవారం విషపు గుళికలు తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. మానసిక స్థితి సరిగా లేని శేకన్న పొలంలో చెట్లకు ఎరువుకోసం పెట్టే గుళికలను తిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కుటుంబ సభ్యులు గమనించి స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదోని ఏరియా ఆస్పత్రికి రెఫర్ చేశారు.

కరువు మండలంగా ప్రకటించాలి

హొళగుంద: అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని వాల్మీకి, దూదేకుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, రైతులు పంపాపతి, తిప్పయ్య, పీరన్న తదితరులు కోరారు. సోమవారం వారు తహసీల్దారు హుసేన్‌సాహెబ్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు మిరప, నకిలీ విత్తనాలతో పత్తి, తుపానుతో పంటలన్నీ నష్టపోయి దిక్కు తోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని వాపోయారు. హొళగుందను కరువు మండలంగా ప్రకటించి పంట ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీని అందించి ఆదుకోవాలని కోరారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

వెల్దుర్తి: గత నెల 17న కృష్ణగిరి మండలం మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థి, వెల్దుర్తికి చెందిన అల్తాఫ్ హుస్సేన్ హంద్రీ నీవా కాలువలో ఈతకు వెళ్లి మృతి చెందిన ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు, వెల్దుర్తి సీపీఐ, ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు సోమవారం స్పందనలో తహసీల్దార్ రాజేశ్వరికు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులను సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

ప్రజా సంకల్ప యాత్ర చరిత్రాత్మకం





పత్తికొండలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి , తుగ్గలిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పత్తికొండటౌన్: ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత జనరంజకపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తి చేసి నేటికి 4 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పత్తికొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పోస్టాఫీసు ఎదురుగా ముస్లిం వీధిలో ఉన్న దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా ఉన్న జగనన్న ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు 2017 నవంబర్ 6న ఇడుపుల పాయలో ప్రజా సంకల్ప పాదయాత్రను ప్రారంభించి 14 నెలల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగించారన్నారు. అధికారంలోకి వచ్చిన 4 ఏళ్ల లోపే 98.56 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రహస్య ఎజెండా బట్టబయలు అయ్యిందన్నారు. పొత్తులు లేకుండా ఎన్నికలకు వెళ్లే ధైర్యం చంద్రబాబుకు లేదన్నారు. ఎంపీపీ ఎం.నారాయణదాసు, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టరు టీఎండీ హుసేన్, సర్పంచులు కురువ అంజినయ్య, హోసూరు నాగప్ప, ప్రభాకర్‌రెడ్డి, కేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నెట్టేకల్లు, నీలకంఠ, కృష్ణారెడ్డి, షాదీఖానా కమిటీ చైర్మన్ హనీఫ్, నాయకులు శ్రీరంగడు, భాస్కర్‌నాయక్, కారం నాగరాజు, లలితా రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: ప్రజా సంకల్ప యాత్ర పూర్తయి నాలుగేళ్లు అయిన సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నివాసంలో సోమవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, పార్టీ పట్టణాధ్యక్షుడు బుట్టారంగయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కృష్ణగిరి: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కృష్ణగిరి జయరాం రెడ్డి, రమేష్ గౌడ్, ఎల్లప్ప, వడ్డె సత్యం తదితరులు సోమవారం స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్ పంపిణీ చేశారు.

ఉపాధి పనులు గుర్తించండి

మద్దికెర: వ్యవసాయ కూలీలు వలస వెళ్లకుండా సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పనులు గుర్తించాలని ఏపీఓ రవీంద్రనాథ్ సూచించారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సోమవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. రైతులతో చర్చించి వారికి ఉపయోగపడే పనులు గుర్తించాలన్నారు. కూలీలు వలస వెళ్లి ఇబ్బంది పడకుండా ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్రికెట్ టోర్నీలు

కృష్ణగిరి: వైఎస్సార్‌సీపీ నాయకుడు, దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి జ్ఞాపకార్థం మండల నాయకులు అండ్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ మండల కేంద్రంలో ప్రారంభం కానుంది. విజేతలకు ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి రూ.10,016, రూ.5,016 నగదు బహుమతులు అందించనున్నారు. పాల్గొనదలచిన జట్లు ఎంట్రీ ఫీజు రూ.400లతో 97012 84961, 93464 49004 నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

వెల్దుర్తి: స్థానిక బాయ్స్ జెడ్పీ హైస్కూల్ మైదానంలో ఈనెల 11న సూపర్ 8 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వెంకటేష్, ఎల్ల, రమణ, గిరి సోమవారం తెలిపారు. గేట్‌మెన్ వెంకట్రాముడు, ఆయన మనుమడు హర్షవర్ధనాయుడు జ్ఞాపకార్థం నిర్వహించే టోర్నీలో విజేతలకు వరుసగా రూ.10 వేలు, రూ.5 వేలు అందించనున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన జట్లు రూ.500 ఎంట్రీ ఫీజుతో 95333 35750, 62818 83004 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

నందవరం: స్పందన ద్వారా వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ నిత్యానందరాజు, ఎంపీడీఓ కృష్ణమూర్తి ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండల అధికారులు స్పందన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జిల్లా ఉన్నాతాధికారుల స్పందన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు. వారు మాట్లాడుతూ స్పందన అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. ఎంఈఓ సుదర్శన్‌రెడ్డి, పీఆర్ ఏఈ జయన్న, ఉపాధి ఏపీఓ మాలిక్ బాషా, ఏపీఎం వీరన్న పాల్గొన్నారు.

చిప్పగిరి: మండలంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో రెండు వినతులు వచ్చినట్లు తహసీల్దారు లక్ష్మినారాయణ తెలిపారు. వినతులు పరిశీలించి తగిన పరిష్కారం చూపుతామన్నారు. సూపరింటెండెంట్ సుధాకర్ రాజు, ఈఓపీఆర్డీ సంజన్న, ఏఓ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.